క్లుప్తంగా

ఉపాధి పనులపై సోషల్ ఆడిట్



మాట్లాడుతున్న డీఆర్‌డీవో రవీందర్

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీ పనులపై చేపట్టిన సామాజిక తనిఖీలో భాగంగా అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహించారు. మండలంలోని తొమ్మిది గ్రామాల్లో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు చేపట్టిన పనులపై ఇటీవల సోషల్ ఆడిట్ సభ్యులు తనిఖీ చేపట్టారు. కూలీలకు రూ.1.25కోట్లు చెల్లించారు. రూ.1.68కోట్లతో ఉపాధిహామీ పథకంలో గ్రామాల్లో 46 సీసీరోడ్ల పనులు చేపట్టారు. జరిగిన పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని డీఆర్‌డీవో రవీందర్ రాథోడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీవో కొమురయ్య, ఏపీడీలు అమృత్‌కుమార్, సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో లావణ్య, ఎంపీవో శేషయ్యసూరి పాల్గొన్నారు.

హోమియోపతి మందుల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగులకు మంగళవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ మందులు పంపిణీ చేశారు. గోదావరిఖని డాక్టర్ రమేశ్‌బాబు సౌజన్యంతో ఎండతీవ్రత పెరగడంతో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు హోమియో పతి మందులు ఉచితంగా అందజేశారు. ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ సలహాదారుడు రమేశ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దు



కేంద్రం సందర్శనలో మార్కెటింగ్ అధికారి

ధర్మారం: రైతులు కేంద్రానికి తరలించిన ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి ఆదేశించారు. ధర్మారం మండలం పత్తిపాక క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించి రైతులతో మాట్లాడారు. తాలు, తప్ప లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా ఆరబెట్టాలని ఆయన రైతులకు సూచించారు. తూకం వేయడంలో ఎలాంటి పైరవీలకు తావులేకుండా క్రమపద్ధతిలో తూకం వేయాలన్నారు. అనంతరం రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పత్తిపాక సింగిల్‌విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, సింగిల్‌విండో సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి అనుమతి తప్పనిసరి

పెద్దపల్లిరూరల్: ఇంటి నిర్మాణ పనులు చేపట్టేందుకు పంచాయతీ నుంచి అనుమతి తప్పనిసరి అని పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ సూచించారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టారదని కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుపై మంగళవారం డీఎల్‌పీవో విచారణ జరిపారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పిస్తామన్నారు. ఎంపీవో సుదర్శన్, మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేశం, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



నృత్యం చేస్తున్న చిన్నారులు

యైటింక్లయిన్‌కాలనీ: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి అన్నారు. మంగళవారం కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో స్పందన మోడల్ స్కూల్ యజమాన్యం నిర్వహించిన వార్షికోత్సవం కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ ఓదెలుయాదవ్, హెచ్ఎం రవీందర్, గోదావరిఖని సిద్ధార్థ పాఠశాల కరస్పాండెంట్ విజయా ఆనంద్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి పనులకు రూ.7లక్షలు

ఓదెల: మండలంలోని కనగర్తి దాసరి పద్మహన్మయ్య జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి పనులకు రూ.7.8లక్షలు మంజూరైనట్లు హెచ్ఎం రమేశ్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో మరగుదొడ్లు, మంచినీటి సౌకర్యాల నిర్మాణం కోసం పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శిరీష పనులను ప్రారంభించారు. కార్యదర్శి ముత్యాల సందీప్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గోదావరిఖనిటౌన్: కోదండ రామాలయంలోని హనుమాన్ ఆలయంలో పూజలు



మంథని: మంత్రపురిలో..



జ్యోతినగర్: ఆలయంలో పూజలు



సుల్తానాబాద్‌లో..



రామగుండం: అన్నదానంలో ఎమ్మెల్యే ఠాకూర్



రామగుండం: పూజల్లో భక్తజనం



యైటింక్లయిన్‌కాలనీ: పూజల్లో పాల్గొన్న భక్తులు



ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమినగర్ హనుమాన్ టెంపుల్‌లో

వైభవంగా హనుమాన్ జయంతి

రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ చిన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేలాదిగా భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. పట్టణంలోని సండే మార్కెట్‌లో మద్ది అన్వేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ ప్రారంభించారు. కార్పొరేటర్ కౌశిక లత–హరి దంపతులు పాల్గొన్నారు.

మంథని: మంత్రపురిగా పిలువబడే మంథనిలో హనుమాన్ జయంతి నిర్వహించారు. స్థానికంగా ఉన్న ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ పీటీఎస్ రింగ్‌రోడ్ సమీపంలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు గోపినాథ్ పంచామృతాభిషేకం నిర్వహించారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయం, పెరిగిద్దె హనుమాన్లు, శాస్త్రినగర్, సాంబశివ ఆలయంలో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎలిగేడు: మండలంలోని ఆయా గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. స్థానిక శ్రీకోదండ రామాలయంలోని హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ప్రత్యేక పూజలు చేశారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ హనుమాన్‌నగర్‌లోని భక్తాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హోమం నిర్వహించారు.

ఓటుహక్కుపై విస్తృత అవగాహన

కోల్‌సిటీ: స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టి లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్‌శాతం పెంచేందుకు కృషి చేయాలని జిల్లా సంక్షేమాధికారి, స్వీప్ ప్రోగ్రాం జిల్లా నోడల్ అధికారి రవూఫ్ ఖాన్, నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో స్థానిక డిగ్రీ కళాశాలలు, మెడికల్ కళాశాల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటుకున్న శక్తిపై ఓటర్లలో అవగాహన పెంచేందుకు విస్తృత భాగస్వామ్యంతో వివిధ అంశాల్లో పోటీలు, 2కే రన్ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ సీడీపీవో స్వరూపారాణి, మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ పీ.వీ.ఉపేందర్‌రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పి.రాజేశ్, రామకృష్ణ, మహర్షి డిగ్రీ కళాశాల అధ్యాపకులు రఘుపతి, గాంధీ మెమోరియల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు రవీందర్, శ్రీచైతన్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఏకాంతం, ట్రినిటీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తాజొద్దీన్ బాబా పాల్గొన్నారు.



సమావేశంలో చర్చిస్తున్న స్వీప్ జిల్లా ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్

ఓటుహక్కును వినియోగించుకోవాలి

జూలపల్లి: ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకమని, ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని నాయబ్ తహసీల్దారు అబూబాకర్ సూచించారు. మండలంలోని పెద్దాపూర్‌లో ఓటుహక్కు వినియోగంపై గ్రామంలో ప్రతిజ్ఞ చేయించి, ఉపాధిహామీ కూలీలకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య, ఆర్‌ఐ సదయ్య, జేపీ శేఖర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

టీబీజీకేఎస్‌కు గౌతం రాజీనామా

రామగిరి: ఆర్జీ–3 డివిజన్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య టీబీజీకేస్ సంఘానికి, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. కొన్నిరోజులుగా టీబీజీకేఎస్ అగ్రనాయకత్వం అవలంబిస్తున్న ధోరణి, సింగరేణి ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవడం, నాయకత్వం చూపిస్తున్న పక్షపాత ధోరణి నచ్చకపోవడంతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. టీబీజీకేఎస్‌లో మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో కాంగ్రెస్‌లో చేరిన వెంకట్రావు వెంట నడుస్తానని ఆయన ప్రకటించారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయంలో మనాలి ఠాకూర్ పూజలు నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కాంగ్రెస్ నాయకులు కొక్కిరాల శ్రీనివాస్, రాజమల్లుగౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వరిలో నేరుగా విత్తే పద్ధతిపై అవగాహన

కమాన్‌పూర్: మండలంలోని గుండారం రైతువేదికల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం టెలి కాన్ఫరెన్స్‌తో రైతులకు వరిలో నేరుగా విత్తే సాగు పద్ధతిపై వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. నేరుగా విత్తడంతో కలిగే లాభాలు వివరించారు. మామిడి పండ్ల సాగుపై వివరించారు. కార్యక్రమంలో ఏవోలు బండి ప్రమోద్‌కుమార్, చిందం శ్రీకాంత్, భూక్య మోహన్, కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌ను పునరుద్ధరించాలి

గోదావరిఖని: జవహర్‌నగర్‌లోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌ను పునరుద్ధరించాలని ఫైట్‌ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ కోరారు. మంగళవారం ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కమ్యూనిటీహాల్లో సరైన సౌకర్యాలు లేక కార్మిక కుటుంబాలు ప్రైవేట్ కమ్యూనిటీ హాళ్లు ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. సాధ్యమైనంత త్వరగా దీనికి మరమ్మతు చేయాలని కోరగా స్పందించిన జీఎం కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఇప్పలపల్లిలో శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో 24వ తేదీ నుంచి 26 వరకు శివపంచాయతన, అభయాంజనేయ స్వామి, నవగ్రహ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గణపతి పూజ, హోమాలు, విగ్రహాలకు జలాధివాసం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, ఫలాధివాసం, శయధివాసం, కుంకుమ పూజలు, గర్తన్యాస, బీజన్యాస, ధాతున్యాస, రత్నన్యాస, పీఠపూజలు, అభిషేకాలు, అలంకరణ, మన్యుసూక్త, సర్పసూక్త, నవగ్రహ రుద్రసూక్తశాల, హోమాలు, జయాదుల బలిప్రదానం, పూర్ణాహుతి, కుంభాభిషేకాలు, హారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన క్రమాలు, విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

పది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మంథని: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని సివిల్ సప్లై అధికారులు పట్టుకొని అప్పగించినట్లు మంథని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. మంగళవారం మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో వాహనం ఆపి తనిఖీ చేయగా అందులో పది క్వింటాళ్ల బియ్యం ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారన్నారు. బిట్టుపల్లి గ్రామానికి చెందిన కాసు రంజిత్ కొంతకాలంగా ప్రజల వద్ద తక్కువ రేటుకు బియ్యాన్ని కొని ఎక్కువ రేటుకు అమ్ముతూ లాభం పొందుతున్నాడని వివరించారు. సివిల్ సప్లై అధికారులు పట్టుబడిన వాహనంతో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కృష్ణవేణి పాఠశాల స్నాతకోత్సవం

రామగిరి: మండలంలోని కల్వచర్ల కృష్ణవేణి పాఠశాల స్నాతకోత్సవాన్ని సెంటినరికాలనీలోని సాయిరాం గార్డెన్‌లో నిర్వహించారు. అలాగే స్పోర్ట్స్‌డే, రిజల్ట్స్‌డే వేడుకలు నిర్వహించారు. యుకేజీ నుంచి 5వ తరగతికి చెందిన విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్‌బాబు, రంజిత్‌రెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



ఆలయంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామిని మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ దర్శించుకున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవం నిర్వహించనున్నందున లక్ష్మీనరసింహుని దర్శనానికి వచ్చిన విప్‌కు పండితులు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేయగా పండితులు స్వామి ఆశీస్సులు అందించారు. సభ్యురాలు జి.రజనీ, అబ్బాపూర్ ఎంపీటీసీ దండె వెంకటేశం, మాజీ సర్పంచ్ జి.రవీందర్‌రెడ్డి, గోపాలకృష్ణ ఉన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ధర్మారం: ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయురాలు అనురాధను ఆదర్శంగా తీసుకోవాలని మండల విద్యాధికారి ఛాయాదేవి అన్నారు. ధర్మారం మండలం దొంగతుర్తి ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసిన అనురాధ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్ఎం వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్‌లో చిడుతల రామాయణం వేస్తున్న సభ్యులకు గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ.10116 అందజేశారు. సంఘం అధ్యక్షుడు కనకట్ల స్వామి, సంఘం నాయకులు జెట్టి సతీశ్, డైరెక్టర్ జెట్టి వెంకటేశం, తీగెల రమేశ్, కనకట్ల శంకరయ్య, కొమురయ్య, ఆకుల లక్ష్మన్, రాజయ్య ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దు



తనిఖీ చేస్తున్న ఆర్డీవో హనుమానాయక్

మంథని: మండలంలోని ఎక్లాస్‌పూర్ వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్డీవో హనుమానాయక్ తనిఖీ చేశారు. వాహనాలను పరిశీలించి రూ.50వేల కంటే ఎక్కువ నగదు ఉంటే సీజ్ చేయాలని ఆదేశించారు.

గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోండి

పెద్దపల్లిరూరల్: ఈతచెట్టుపై నంచి జారిపడడంతో గాయాలైన మండలంలోని సబ్బితం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆదుకోవాలని సర్వాయి పాపన్న జిల్లా అధ్యక్షుడు పడాల కొమురయ్య కోరారు. ఎక్సైజ్‌శాఖ జిల్లా కార్యాలయంలో వినతిపత్రం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

వైభవంగా మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు



దర్శనం కోసం క్యూలైన్‌లో ఉన్న భక్తులు



అమ్మవారు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం చిన్నకల్వలలోని శ్రీమహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి ప్రారంభం కాగా మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మంగళవారం మహాపూర్ణాహుతి, మహాపడి నైవేద్య నివేదనం, నాకబలి, అలాగే హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎస్సై శ్రావణ్‌కుమార్ దంపతులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు దేవరకొండ కృష్ణమాచార్యులు, రాధాకృష్ణమాచార్యులు, శ్రీధరాచార్యులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్య పెడుతున్న కాంగ్రెస్



మాట్లాడుతున్న ఓరుగంటి రమణారావు

రామగిరి: ఆచరణలో అమలుకాని హామీలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించరని బీఆర్ఎస్ మంథని ఇన్‌చార్జి ఓరుగంటి రమణారావు అన్నారు. మంగళవారం సెంటనరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దేవుడి మీద ప్రమాణాల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించాన్నారు. హామీలను ఎలా అమలు చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండల అధ్యక్షుడు శంకేశీ రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, నాయకులు మ్యాదరబొయిన కుమార్ యాదవ్, కాపురబొయిన భాస్కర్, దామెర శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించండి సారూ



ఓపెన్ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త

జ్యోతినగర్: రోడ్డు పక్కన ఉన్న ఓపెన్ డ్రైనేజీ చిన్నగా ఉండటం, కాలువ నిండా చెత్త పేరుకుపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, సమస్య పరిష్కరించాలని విన్నవించినా మున్సిపల్ అధికారులు, సంబంధిత విభాగం అధికారులు బుట్టదాఖలు చేస్తున్నారని ఓ పౌరుడు తన ఆవేదనను మీడియాకు విన్నవించాడు. రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ అన్నపూర్ణకాలనీలోని 4-2-299 ఇంటి ముందు ఉన్న ఓపెన్ డ్రైనేజీ చిన్నగా ఉండటం దానిలో చెత్త పేరుకుపోవడంతో నీరు వెళ్లడం లేదని కాలనీకి చెందిన పెగడపల్లి నవీన్‌కుమార్ ఆరోపించారు. ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు, స్థానిక కార్పొరేటర్‌కు విన్నవించినా సమస్య మాత్రం సమస్యగానే ఉందన్నారు. మున్సిపల్ బడ్జెట్‌తో నిర్మించలేని పక్షంలో తన సొంత ఖర్చులతో నిర్మించుకుంటానని విజ్ఞప్తి చేసినా అనుమతి ఇవ్వడం లేదని ఆవేదనకు గురయ్యారు. మున్సిపల్ అధికారులు తన సమస్యను మానవతా దృక్పదంలో ఆలోచించి న్యాయం చేయాలని కోరారు.

‘కొప్పుల’ను గెలిపించుకుందామని సంకల్ప్ ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

జూలపల్లి: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుందామని జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం జూలపల్లిలో యాదవ సంఘం జిల్లా నాయకులు, స్వచ్ఛంద సేవకుడు మారం తిరుపతియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘కొప్పుల’ విజయ సంకల్ప్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాలగాని సతీశ్, శ్రీనివాస్‌గౌడ్, మల్లెత్తుల కనుకయ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు సత్వర పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

పెద్దపల్లిరూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఏదైనా సమస్య ఏర్పడితే యుద్ధతిపదికన పరిష్కార మార్గాలు చూపాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. వేసవికాలంలో తాగునీటి సమస్య రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే ఉపాధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పనులు చేయించాలన్నారు. సమావేశంలో ఎంపీవో సుదర్శన్, ఏపీవో రమేశ్ ఉన్నారు.

ట్రినిటిలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెలబ్రేషన్స్



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కాసులపల్లిలోని ట్రినిటి ఉన్నత పాఠశాలలో మంగళవారం స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెలబ్రేషన్స్ కార్యక్రమం జరిగింది. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ చేసిన నృత్యాలు అలరింపజేశాయి. పలు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి అందించారు. ప్రిన్సిపాల్ బాపురెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో స్నాతకోత్సవం..

పట్టణంలోని ట్రినిటి ప్రైమరీ పాఠశాలలో సోమవారం స్నాతకోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ఘటనపై విచారణ జరపాలి



వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ నాయకులు

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని సుల్తానాబాద్ శాస్త్రీనగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 19న కలుషిత ఆహారం తిని 25మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఏబీవీపీ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ కోరారు. మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఘటన జరిగిన సమయంలో ప్రిన్సిపాల్ సెలవులో ఉన్నారని తెలిపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామస్వామి నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థులు కలుషితాహారం తిని అస్వస్థతకు గురయ్యారని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు రాజశేఖర్, అరవింద్ ఉన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా :
9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్, SR - 9573331940
మంథని : రాజేశ్ - 9676603963
రామగుండం : సర్వర్ - 6281694028
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899